క్లుప్తంగా

పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం



విరాళం అందిస్తున్న గోపాల్‌రెడ్డి

గుర్రంపోడు: గుర్రంపోడు జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి సోమవారం లక్ష రూపాయల విరాళ చెక్కును పాఠశాల గజిటెడ్ హెచ్‌ఎం కె.రాములుకు అందించారు. ఈ సందర్భంగా దాత గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు త్వరలో టై, బెల్టులు, బ్యాడ్జీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాల సిబ్బంది గోపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా, ఉట్లపల్లి సర్పంచ్ షాహిన్ మదార్‌షా, ఉపాధ్యాయులు జ్యోతి, అయిటిపాముల యాదగిరి, శ్రీదేవి, మంగమ్మ, రామలింగమ్మ, సుధారాణి, ఎస్.రాములు, అర్చన, నాగేశ్వర్‌రావు, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి దాతృత్వం



నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న మనోహర్‌రెడ్డి

పెద్దవూర: మండలంలోని పర్వేదుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో రూ.40 వేల విలువైన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, జామెట్రీ బాక్స్‌లు, పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సురేష్, గ్రామస్తులు రామకృష్ణ, నరేష్, పూలునాయక్, భిక్షం, మహేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు అలవెన్స్ చెల్లించాలి

దేవరకొండ: గ్రూప్–4 పరీక్ష విధులు నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లకు అలవెన్స్ చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అధికారులను కోరారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నూనె రామస్వామి, నూనె వెంకటేశ్వర్లు, వెంకట్రాములు, మల్లయ్య తదితరులున్నారు.

ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని మండల విద్యాశాఖ అధికారి తరి రాము అన్నారు. పది మందితో కూడిన కమిటీ సభ్యులతో సోమవారం మండలంలోని నెల్లికల్లు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు ఉన్నారు.

వేములపల్లి ఇన్‌చార్జి ఎంపీడీఓగా జ్యోతిలక్ష్మి



వేములపల్లి: వేములపల్లి ఇన్‌చార్జి ఎంపీడీఓగా మిర్యాలగూడ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. వేములపల్లి ఎంపీడీఓ అజ్మీరా దేవిక సెలవులపై వెళ్లడంతో ఆ స్థానంలో ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ మండలంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

వైభవంగా మండలాభిషేకం

హాలియా: మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం మండలాభిషేకం పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయంలో ఇటీవల నూతన విగ్రహాలను ప్రతిష్ఠించిన సందర్భంగా మండలాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు, గోవర్ధనరాఘవా చార్యులు, యజ్ఞ ఆచార్యులు శ్రీరామచార్యులు, విజయ్‌కుమార్, ఆచార్య శ్రీనాథ్ ఆధ్వర్యంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, కంకణధారణ, మూలమంత్ర హోమం, నవ కలశాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యడవెల్లి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ అనుపమరెడ్డి, పీఏసీఎస్ కొత్తపల్లి డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య యాదవ్, విశ్రాంత పీఈటీ కీసర యుగేంధర్‌రెడ్డి, గ్రామ పెద్దలు కీసర రాంరెడ్డి, అనుముల సాయికుమార్, పేరూరి గోవింద్, కొండలు, నరేష్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

నిడమనూరు: మండలంలోని మారుపాక ఆవాస గ్రామమైన లక్ష్మీపురంలో గోపు హన్మంతరెడ్డికి చెందిన పాడిగేదె విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. బాధిత రైతు గోపు హన్మంతరెడ్డి తెలిపిన వివరాలు.. రోజు మాదిరిగా సోమవారం మేత కోసం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన పాడిగేదె అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్‌కు తగిలి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. దీని విలువ రూ.70వేలు ఉంటుందని, తన కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు కోరారు.

మార్మోగిన సాయి నామస్మరణ

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

- చింతపల్లి, హాలియా ఆలయాలకు భారీగా తరలొచ్చిన భక్తజనం
- ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు



మిర్యాలగూడ : వెంకటాద్రిపాలెంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ సరళ తదితరులు



చింతపల్లి: సాయిమందిరంలో పూజలకు హాజరైన భక్తులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని హనుమాన్‌పేటలోని శ్రీసాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని మందిరం కమిటీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, ప్రసాద్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, పెండ్యాల పద్మావతి, ఆలయ కమిటీ చైర్మన్ గౌరు దయాకర్, వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, చిలుకూరి శ్యాం, నాగార్జున, కూరాకుల గోపీనాథ్ తదితరులున్నారు. పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయం, ఆర్య సమాజ మందిరంలో సోమవారం పతంజలి యోగా గురువు లక్ష్మయ్య ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా మహా యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచయ్య, పీరారెడ్డి, నర్సయ్య, సత్యం, గోవర్ధన్‌రెడ్డి, సూర్యరావు, శ్రీనివాస్, నారాయణ, ప్రభాకర్, కల్పన, జ్యోతి, సుజాత, మనోహరమ్మ, తులసి, శోభారాణి తదితరులున్నారు.

వెంకటాద్రిపాలెంలో..

మిర్యాలగూడ: మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో గల సాయిబాబా గుడిలో సోమవారం గురు పౌర్ణమి పూజలను ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గుండపునేని మాధవరావు, మాధవి దంపతులు, రామకృష్ణలు ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, వాసు, సతీష్ తదితరులున్నారు.

త్రిపురారం: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. పెద్దదేవులపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్ సాయిబాబాకి ప్రత్యేక పూజలు జరిపించి 200 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బహునూతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కిక్కిరిసిన చింతపల్లి సాయి మందిరం

చింతపల్లి: గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం చింతపల్లిలోని షిర్డీ సాయినాథుని దేవాలయం భక్తులతో కిక్కిరిసింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు సాయినాథుని దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. సాయినాథున్ని దర్శించుకునేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలిరావడంతో ఆలయ సన్నిధి సందడిగా మారింది. సాయినామ స్మరణతో ఆలయం మార్మోగింది. సాయినాథుని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకున్నారు. సాయి దేవాలయంలో పీఠాధిపతులు రామచరణ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, ఊరె కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి తడకమళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

హాలియా: హాలియాలోని షిర్డీసాయి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజామున కాగడ హారతి, బాబాకి 108 కలశాలతో కలశాభిషేకం, పుష్పార్చన, సంస్థాన్ హారతి, సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, సాయి సచ్చరిత్ర పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల్లో సాయినాథున్ని విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తేలపోలు శేఖర్, ప్రధాన కార్యదర్శి బాణోతు సక్రూనాయక్, కోశాధికారి మిట్టపల్లి శివకుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మేడపల్లి మోహన్‌రావు, చీదళ్ల లింగయ్య, మిట్టపల్లి వాసులు, చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు, వెంపటి శ్రీనివాస్, తేలప్రోలు బాలకృష్ణ, సురేందర్, రవీందర్, వెంకన్న, ఆంజనేయులు, కొందూరు గణేష్, శశిరేఖ, రాజేశ్వరీ, ధనలక్ష్మి, శోభ, మాదవి, ఆలయ ప్రధాన అర్చకులు మనోజ్‌పాండే, రమణాచార్యులు ఉన్నారు.

నిడమనూరు: మండలంలోని సాయి ఆలయాల్లో సోమవారం గురుపూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని శాఖాపురం, వెంకట్‌నగర్‌లోని శ్రీషిర్డి సాయి ఆలయాల్లో వ్రతాలు, సత్‌సంఘాలు నిర్వహించారు. శాఖాపురం వంద అడుగుల శ్రీషిర్డీ సాయి స్థూపం వద్ద భక్తులు ప్రదక్షిణలు చేసి పూజలు నిర్వహించారు.

కొండమల్లేపల్లి: గురుపౌర్ణమి సందర్భంగా కొండమల్లేపల్లిలోని బీసీ కాలనీలో గల శ్రీ ఆంజనేయ దుర్గామాత దేవాలయంలో వేదమూర్తి శ్రీరామశర్మ ఆచార్య మాతా భగవతీదేవి ఆధ్వర్యంలో సోమవారం విష్ణు సహస్రనామాలు, గాయత్రి యజ్ఞం, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కామిశెట్టి పాండరయ్య, చంద్రమౌళీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డిండి: మండల కేంద్రంలోని షిరిడి సాయి ఆలయంలో భక్తులు సోమవారం గురు పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పూజలు, వ్రతాలు చేశారు. సాయంత్రం గ్రామ పురవీధుల గుండా భజన పాటల నడుమ బాబా పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చెర్మన్ పానుగంటి లక్ష్మీ నరసింహ, పర్వత్‌రెడ్డి, విజయ్, రమేష్, మల్లయ్య, శ్రీవేది, పద్మ, సుధా, మమత, అనిత, రాణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, ఉపసర్పంచ్ పద్మ, ఆలయ స్థల దాత ఉత్తరరెడ్డిసుజాత దంపతులు, భక్తులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : హనుమాన్‌పేటలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు తదితరులు



హాలియాలో కలశాలతో వస్తున్న కమిటీ సభ్యులు



త్రిపురారంలో బాబా పల్లకీ సేవలో పాల్గొన్న ఎంపీపీ పాండమ్మ, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

పట్టణ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

- మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ టౌన్: పట్టణ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని 29వ వార్డు బంగారుగడ్డ, గీత మందిరం ఓవర్ హెడ్ ట్యాంకు పక్కన రూ.20లక్షలతో చేపట్టిన నూతన వంతెన నిర్మాణ పనులు, టీయూఎఫ్‌డీఐసీ నిధులు రూ.36లక్షలతో బంగారుగడ్డ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న 32వ వార్డులో మసీద్–ఏ–అక్బర్ 600 మీటర్ల నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు జావిద్, కుర్ర చైతన్య, ఫర్జానాబేగం మోయిజ్, అన్నభీమోజు నాగార్జునచారి, మాజీ కౌన్సిలర్ ఎండీ. మాజీద్, జానీ, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, నాయకులు లక్ష్మీనారాయణ, మౌలానావలిఉల్ల, ఫయిమొద్దీన్, వజ్రం, మౌజంఅలీ, హబీబ్ పాల్గొన్నారు.

రజకుల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

తెలంగాణలో రజకుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. రజకుల సంక్షేమానికి ఇటీవల ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ సోమవారం పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో సాగర్ రోడ్డులో గల తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భాస్కర్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతుబంధు అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నాగార్జునచారి, నూకల హన్మంతరెడ్డి, చిట్టిబాబు నాయక్, రజక సంఘం నాయకులు నాగభూషణం, యాదగిరి, రాజశేఖర్, భీమరాజు తదితరులున్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

అనంతరం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయతీలో సోమవారం రూ.15లక్షలతో చేపట్టిన కల్వర్టు, ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రారంభించి మాట్లాడారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులతోపాటు ఎంపీపీ నూతన సరళహన్మంతరెడ్డి, సర్పంచ్ భారెడ్డి అశోక్‌రెడ్డి, మాలోతు రవీందర్‌నాయక్, ఎంపీటీసీ ఆకుమర్తి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు

నిడమనూరు: నిడమనూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) విద్యార్థినులు ముగ్గురికి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత తెలిపారు. సోమవారం ప్రకటించిన బాసర ట్రిపుల్ ఐటీ ఫేజ్–1లో పాఠశాలకు చెందిన సుంకోజు అక్షిత, కొండోజు ప్రసన్న, కట్టెబోయిన అలేఖ్య ఎంపికయ్యారు. వీరికి ప్రిన్సిపాల్, పాఠశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో టెన్త్ చదివిన పెద్దవూర మండలం జయరాంతండాకు చెందిన రమావత్ సౌజన్య బాసర ఐటీలో సీటు సాధించిందని హెచ్‌ఎం విజయలక్ష్మి తెలిపారు.

మాడుగులపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో చదివిన అబంగాపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి పొట్ల సాయి బాసర ట్రిపుల్ ఐటీలో బీసీ–డీ కేటగిరీలో సీటు సాధించాడని పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం నర్సింహ నాయక్ తెలిపారు. విద్యార్థిని పాఠశాల హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

కొండమల్లేపల్లి: బాలబాలికలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు ఉంటాయని కొండమల్లేపల్లి ఎస్ఐ వీరబాబు పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా సోమవారం కొండమల్లేపల్లిలోని ఓ కిరాణ జనరల్ స్టోర్‌లో పనిచేస్తున్న రామునిగుండ్ల తండాకు చెందిన ఆంగోతు మురళి అనే బాలుడిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ మేరకు షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బుద్ధవనంలో ఉపాధి అవకాశాలు కల్పించాలి

నాగార్జునసాగర్: తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (టూరిజం కార్పొరేషన్) చైర్మన్ అయ్యాక మొదటి సారిగా నాగార్జున సాగర్‌కు వచ్చిన గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌ను స్థానిక నాయకులు సోమవారం బుద్ధవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానికులకు బుద్ధవనంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సన్మానించిన వారిలో బీఆర్‌ఎస్ రాష్ట్రనాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, పిల్లి అభినయ్ తదితరులు ఉన్నారు.



శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్: నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్న పట్టణంలోని సంస్కృతితోపాటు ఇతర ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, జగన్నాయక్, వీరన్న, శివ, మనోహర్, సుమన్, మధు, అఖిల్, కిరణ్, మహేష్, కోటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మిర్యాలగూడలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను ఆపాలని కోరుతూ బీసీ, మాలమహానాడు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతి పత్రం అందదజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాలమహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రదాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, నాయకులు శంబయ్య, చంద్రబాబు, శ్రీను, కాశయ్య తదితరులున్నారు.



అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చింతపల్లి: నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపిచంద్ కోరారు. ఈ మేరకు సోమవారం చింతపల్లిలో ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస విద్యార్హత లేనివారిని తక్కువ జీతానికి ఉపాధ్యాయులుగా నియమించుకుంటూ విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట రాకేశ్, ఈశ్వర్ ఉన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

త్రిపురారం: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు దేవోజు సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జీపీ కార్మికులతో కలిసి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అలివేలు మంగమ్మకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అర్హులైన కార్మికులకు బిల్ కలెక్టర్‌గా, కార్యదర్శుల పదోన్నతి కల్పించాలని, రూ.26 వేల జీతం అమలు చేయాలన్నారు. ఈ నెల 6నుంచి చేపట్టే రాష్ట్రవ్యాప్త సమ్మెలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకన్న, ముత్తమ్మ, హుస్సేనమ్మ,సాలమ్మ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ సిబ్బంది కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంపీపీ పుట్టల సునీతకు వారు వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈట మారయ్య, సైదులు, శ్రీను, లక్ష్మీ, ఉదయ్‌కుమార్, పాషా, బుచ్చిరాములు, సైదులు, కోటయ్య, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వివాహిత ధర్నా



ధర్నా చేస్తున్న మాధవి, కుటుంబ సభ్యులు

డిండి: వివాహం అనంతరం తన భర్త సరిగ్గా చూసుకోక పోవడంతోపాటు కుల వివక్ష, వరకట్నం వేధింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఎలాగైన తనకు న్యాయం చేయాలంటూ ఓ వివాహిత భర్త ఇంటి మందు టెంట్ వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేపట్టింది. ఈ ఘటన సోమవారం మండలంలోని చెర్కుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని టి.గౌరారం గ్రామానికి చెందిన మున్సూపు సాగర్, కలమ్మ ఏకైక కుమార్తె మాధవి(ఒడ్డెర సామాజిక వర్గం)తో చెర్కుపల్లి గ్రామానికి చెందిన మేకల మధుకర్‌రెడ్డికి పెద్దలు సమక్షంలో వరకట్నం అప్పజెప్పుతూ 2020 మే 17న వివాహం జరిగింది.. అప్పటి నుంచి దాదాపు 8 నెలల వరకు వీరి సంసార జీవితం సాఫీగా కొనసాగింది. తదనంతరం భర్తతోపాటు అత్త, మామకుల వివక్ష చూపడంతోపాటు అదనపు వరకట్నం తీసుకురావాలని మాధవిని వేధిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాధవి 2021 జూలై 5న నల్లగొండ షీటీంను ఆశ్రయించింది. దీంతో భర్తతోపాటు అత్త మామలకు అక్కడ కౌన్సిలింగ్ ఇచ్చినా వారిలో మార్పు రాకపోవడంతో అదే సంవత్సరం ఆగస్టు 6న మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కూడా పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేక పోవడంతో తమకు న్యాయం చేయాలంటూ దేవరకొండ సివిల్ జేఎఫ్‌సీఎం కోర్టుకు వెళ్లింది. కాగా మాధవి మెయింటనెన్స్ ఖర్చు కింద ప్రతినెలా రూ.8వేలు చెల్లించాలని భర్త మధుకర్‌రెడ్డికి 2022 మార్చి 16న కోర్టు తీర్పు ఇచ్చింది. కానీ మధుకర్‌రెడ్డి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం చెర్కుపల్లిలో గల భర్త ఇంటి ముందు తన కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేపట్టింది.

సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

చింతపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పీఆర్టీయూ–టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ–టీఎస్ ముందుంటుందన్నారు. ఉపాధ్యాయులు పీఆర్‌టీయూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సుదీర్‌కుమార్, కిరణ్‌కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, వాసుదేవరెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, శేషు, మోతీలాల్, ఝాన్సీ, పద్మావతి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ప్రమోషన్లు, బదిలీలకు కృషి

గుర్రంపోడు: ఉపాధ్యాయ ప్రమోషన్లు, బదిలీలకు పీఆర్‌టీయూ కృషిచేస్తుందని మాజీ ఎమ్మెల్సీ, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర నాయకుడు పూల రవీందర్ అన్నారు. సోమవారం గుర్రంపోడులో పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాళం నారాయణరెడ్డి, ఎంఈఓ తరి రాము, పీఆర్టీయూ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, మేకల జాన్‌రెడ్డి, నాయకులు గాదె వెంకట్‌రెడ్డి, తీగల శంకరయ్య, రామకృష్ణారెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు రాములు, శ్రీనయాచారి, హిమజ, మండల అధ్యక్ష కార్యదర్శులు మేకల అన్నపురెడ్డి, నాంపల్లి శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

హాలియా: ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, హాలియా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి అన్నారు. సోమవారం పీఆర్‌టీయూ అనుముల మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రవి, మంచికంటి మధు, జిల్లా బాధ్యులు చిలకరాజు శ్రీనివాస్, పాంపాటి అరవింద్‌కుమార్, మందా సైదులు రావు గౌతమ్, సోమగాని శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు నెమలి వెంకట్‌రెడ్డి, చంద్రుడు నాయక్, అహ్మద్, హాలియా పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, బాస్కర్, ఫిరోజ్, వెంకటేశ్వర్లు, అంజయ్య, నాగేశ్వరరావు. రాజా, పద్మావతి, జ్యోతిలక్ష్మి, గిరిజ, ఆస్మా ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి



గుర్రంపోడు: సభ్యత్వాలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్



తిరుమలగిరి: రాజవరంలో సభ్యత్వాలు అందజేస్తున్న సంఘం నాయకులు

అడవిదేవులపల్లి: అడవిదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబాగాంధీ విద్యాలయంలో సోమవారం పీఆర్‌టీయూ–టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఫణికుమార్, రాష్ట్ర పత్రిక సంపాదకవర్గం సభ్యులు నర్సింహనాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కాశీయాదవ్, మండల విద్యాశాఖాధికారి బాలాజీనాయక్, నాయకులు అబ్బాస్ అలీ, అంబటి శ్రీనులతో పాటు పలువురు నాయకులు తదితరులున్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యమని టీఎస్ పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మొక్క పరశురాంగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని ఆయా పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల మధు, రాష్ట్ర పీఆర్‌టీయూ అసోసియేట్ అధ్యక్షుడు కొంగరి సత్యనారాయణ, మండల అసోసియేట్ అధ్యక్షుడు కూన్‌రెడ్డి సైదిరెడ్డి, సంఘం నాయకులు రాపోలు పరమేష్, సైదిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భాణు, రామంజిరెడ్డి, పార్వతమ్మ, విజయలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి



1వ వార్డులో మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ

దేవరకొండ: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అన్నారు. తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలో చేపట్టిన ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నరసాపురం రైతులకు పోడు పట్టాలివ్వాలి

మిర్యాలగూడ అర్బన్: దామరచర్ల మండలంలోని అన్ని గ్రామాలతోపాటు నరసాపురం రైతులకూ పోడు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం 826 సర్వే నంబర్‌లో ఉన్న అటవీ భూమిలో సాగు చేస్తున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆర్డీఓ చెన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు డి.శాంత నాయకులు యాదగిరి, ఎం.కుమారి, మానోతు చందన, మల్లీశ్వరి, రాజ్యం, మంత్రియ, రాంబాబు, బిచ్చాలి, మంగి, సుశీల, సైదానాయక్, జ్యోతి తదితరులున్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

కొండమల్లేపల్లి: ఈనెల 7న దేవరకొండలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు అందుగుల కేశవులు కోరారు. ఈ మేరకు సోమవారం సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అందుగుల మధు, వస్కుల చంద్రయ్య, అందుగుల సైదులు, ఏ.లాలు పాల్గొన్నారు.

రేపు ఆత్మీయ చైతన్య సదస్సు

దేవరకొండ: ఈనెల 5న దేవరకొండలో నిర్వహించనున్న జిల్లాస్థాయి ఆత్మీయ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండలో సంఘం డివిజన్ అధ్యక్షుడు ఏకుల సురేష్, నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సమావేశంలో ఏకుల రాజారావు, నాగటి జోసెఫ్, భూతం అర్జున్, సైదులు, చెన్నయ్య, పర్వతాలు, వినోద్, రెడ్డిమల రవి, ఆంజనేయులు, తిరుమలేశ్ పాల్గొన్నారు.

నల్ల ఆర్డినెన్స్ రద్దు చేయాలి

మిర్యాలగూడ అర్బన్: ఢిల్లీ ప్రభుత్వంపై కేంద్రం తీసుకొచ్చిన నల్ల ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్‌చేశారు. ఆర్డినెన్స్‌ను ఖండిస్తూ సోమవారం మిర్యాలగూడలో ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కమిటీ నాయకులు ఎండీ.కుతుబుద్దీన్, చేగొండి మహేందర్‌యాదవ్, ప్రవీణ్‌కుమార్, నాగేందర్‌నాయక్, వరప్రసాద్, అశోక్, శివ తదితరులు పాల్గొన్నారు.